BASAVATARAKAM INDO-AMERICAN CANCER HOSPITAL & RESEARCH INSTITUTE

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 02-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 351 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# రొబోటిక్ సర్జికల్ సిస్టం వినియోగంపై బసవతారకంలో ప్రత్యేక వర్క్ షాపు

## - బసవతారకఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో రెండు రోజులపాటు వర్క్ షాప్

## -పాల్గొన్న రెండు తెలుగు రాష్ట్రాల వైద్యులు

## -4వ జనరేషన్ డావిన్సి రోబొటిక్ వ్యవస్థను బసవతారక హాస్పిటల్ లో అందుబాటులోనికి తీసుకొని వచ్చామన్న బసవతారక చైర్మన్ నందమూరి బాలకృష్ణ





హైదరాబాద్, ఫిబ్రవరి 2(నిజం చెపుతాం):బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ లోని యూరో ఆంకాలజీ విభాగం వారు యూరో ఆంకాలజీలో రొబోటిక్ సర్జికల్ సిస్టం యొక్క వినియోగంపై ప్రత్యేక వర్క్ షాపు ను ఆదివారం నిర్వహించింది. ఈ వర్క్ షాపులో హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజీ విభాగపు అధిపతి డా. టియస్ రావ్ మార్గదర్శకత్వలో యూరో ఆంకాలజీ విభాగపు అధిపతి డా. రాకేష్ శర్మ నేతృత్వంలోని సుక్షితులైన శస్త్ర చికితిత్స నిపుణులు అత్యాధునిక రోబోటిక్ సర్జకిల్ సిస్టం ను ఉపయోగించి ఎలాంటి సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేయవచ్చో లైవ్ లో ప్రదర్శిస్తూ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా రెండు రోజుల పాటూ అనగా ఫిబ్రవరీ 1 నుండి 2 వ తేదీలలో రొబోటిక్ సర్జికల్ వ్యవస్థను ఉపయోగించి ప్రొస్టటెక్టమీల నుండి లాప్రోస్కోపిక్ సిస్టెటమీస్ లతో పాటూ ఖచ్చితత్వంతో కూడిన నెఫ్రెక్టమీస్ వరకూ పలు రకములైన శస్త్ర చికిత్సలను డా. రాకేష్ శర్మ, సీనియర్ యూరో ఆంకాలజిస్టు మరియు యూరో ఆంకాలజీ విభాగాధిపతి నేతృత్వంలో డా. శ్రీవత్స నరసింహ, డా. అశ్విన్ గిరిధర్, డా. అమిరేష్ మోహన్ లతో కూడిన బిఐఏసిహెచ్ అండ్ ఆర్ఐ శస్త్ర చికిత్స నిపుణుల బృందం ద్వారా వివరించబడ్డాయి.రెండు రోజుల పాటూ నిర్వహించబడిన ఈ వర్క్ షాపును ఉదయం 9 గంటలకు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ చైర్మన్ లాంఛనంగా ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. రాఘవరావు పోలవరపు, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. కె కృష్ణయ్య సీఈవో, డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ, చైర్మన్ మాట్లాడుతూ రొబోటిక్ సర్జరీ సిస్టం ను హాస్పిటల్ లో 2017 లోనే అందుబాటులోనికి తీసుకొని వచ్చామని వివరించారు. ఈ వ్యవస్థను ఉపయోగించి సుమారు 800 కి పైగా శస్త్ర చికిత్సలను చేయడం ఒక రికార్డని తెలుపుతూ 31 జనవరి నాడు అత్యాధునిక 4వ జనరేషన్ డావిన్సి రాబొటిక్ వ్యవస్థను హాస్పిటల్ అందుబాటులోనికి తీసుకొని వచ్చామని గుర్తు చేశారు. ఇతర హాస్పిటల్స్ కన్నా బిఐఏసిహెచ్ ఎండ్ ఆర్ఐ లో ఈ రొబోటిక్ శస్త్ర చికిత్సలను అత్యంత అందుబాటైన ధరలలో చేస్తున్నామని వివరించారు. ఇలా ఎప్పటికపుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవస్థలను బసవతారకం ప్రవేశ పెడుతుందని వాటి ద్వారా సంపాదించిన విజ్ఞానాన్ని, అనుభవాన్ని పంచడానికి ఇలాంటి ఎన్నో వర్క్ షాపులను నిర్వహిస్తోందని ప్రకటించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నో చోట్ల ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను కూడా హాస్పిటల్ నిర్వహిస్తోందని తద్వారా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించే ప్రయత్నం చేస్తోందని కూడా వివరించారు. కార్యక్రమంలో డా. రాఘవరావు పోలవరపు, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్, డా కల్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్, అకడమిక్స్, డా ఫణి కోటేశ్వరరావు, మెడికల్ సూపర్నింటెండెంట్, డా. రాకేష్ శర్మ, హెడ్-యూరో ఆంకాలజీ విభాగం, రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన వైద్యులు, హాస్పిటల్ వైద్యులు, వైద్యేతర సిబ్బంది సంఖ్యలో పాల్గొన్నారు.















